Cambridge Assessment International Education

# Cambridge International AS Level

**TELUGU LANGUAGE** **8690/02**

Paper 2 Reading and Writing **October/November 2024**

INSERT **1 hour 45 minutes**

*5663693911-I*

**INFORMATION**
- This insert contains the reading passages.
- You may annotate this insert and use the blank spaces for planning. **Do not write your answers** on the insert.

**సమాచారం**
- ఈ లోకూర్పులో (ఇన్సర్ట్) పఠన ప్రకరణాలు ఉన్నాయి.
- మీరు ఈ లోకూర్పులో (ఇన్సర్ట్) లో వ్యాఖ్యానించవచ్చు మరియు ఖాళీ ప్రదేశాన్ని ప్రణాళిక కొరకు ఉపయోగించవచ్చు. మీ సమాధానాలు లోకూర్పు (ఇన్సర్ట్) మీద / లోపల **వ్రాయకండి**.

This document has **8** pages. Any blank pages are indicated.



© UCLES 2024

## విభాగం 1

పాఠ్యం **1 పరిరక్షణ**ని చదివి, ప్రశ్నపత్రంలోని **1**, **2**, **3** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

పాఠ్యం **1**

### పరిరక్షణ

ప్రకృతి పరిరక్షణ అనేది ప్రస్తుత మరియు భవిష్యత్తు తరాల కోసం సహజ వనరులను రక్షించే చర్య. దీనికి ఉదాహరణలు - చిత్తడి నేలలను సంరక్షించే కార్యక్రమాలు, పాత భవనాలను రక్షించడానికి ప్రయత్నించటం, వాడనప్పుడు దీపాలు ఆర్పి ఉంచటం ద్వారా విద్యుత్ ని ఆదా చేయటం వంటివి. పరిరక్షణ గురించి శ్రద్ధ వహించే వ్యక్తులు సహజ వనరులను సంరక్షించడానికి ప్రయత్నిస్తారు, తద్వారా అవి భవిష్యత్తు తరాల వారికి కూడా అందేలా చూస్తారు.

ప్రకృతి పరిరక్షణలో ముఖ్యంగా చెప్పుకోదగినవి మూడు రకాలు – పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణ మరియు జల పరిరక్షణ. అతిగా చేసే వ్యవసాయం, అటవీ నిర్మూలన మరియు శిలాజ ఇంధనాలను కాల్చటం వంటి మానవ కార్యకలాపాల ఫలితంగా నష్టం జరగకుండా నిరోధించడానికి సహజ ప్రపంచాన్ని సంరక్షించే పద్ధతే పర్యావరణ పరిరక్షణ. వన్యప్రాణుల పరిరక్షణ అనేది జంతు జాతులను మరియు వాటి ఆవాసాలను రక్షించే పద్ధతి. ప్రపంచ పర్యావరణ వ్యవస్థలలో భాగంగా, వన్యప్రాణుల పరిరక్షణ ప్రకృతి ప్రక్రియలకు సమతుల్యతను మరియు స్థిరత్వాన్ని అందిస్తుంది. జల పరిరక్షణ అంటే జల వనరులను కాపాడటం, నది మరియు సముద్ర జలాలు వ్యర్థాలతో కలుషితం కాకుండా చూడటం, జలచరాలను రక్షించటంలాంటి చర్యలు. ఇదంతా ప్రణాళికాబద్ధమైన నిర్వహణ ద్వారా సాధించవచ్చు.

పరిరక్షణ అనేది వేట, గనుల త్రవ్వకం(మైనింగ్) వంటి కార్యకలాపాల కోసం మానవులు ప్రకృతిని స్థిరంగా ఉపయోగించడాన్ని సూచిస్తుంది. పరిరక్షణ చేయడానికి మూడు ముఖ్య కారణాలు: మానవులు చేసిన కొన్ని నష్టాలను సరిచేసి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా పర్యావరణాన్ని కాపాడేందుకు, వివిధ జాతుల వైవిధ్యాన్ని మానవ మరియు వన్యప్రాణుల ప్రయోజనం కోసం కొనసాగించటం, విద్య మరియు పర్యావరణాన్ని ఆస్వాదించడానికి అవకాశాలను అందించటం.

పరిరక్షణ వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అనేక జాతులు మనుగడ కోసం ఇతరులపై ఆధారపడటం వలన మరిన్ని జాతులు జీవించగలవు. వన్యప్రాణులు అధికంగా ఉన్న దేశాలు పర్యావరణ పర్యాటకాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. దీనివల్ల పర్యాటకులు ఈ ప్రత్యేక పర్యావరణ వ్యవస్థను సందర్శించి ఆనందించవచ్చు, తద్వారా వారు పరిరక్షణకు దోహదపడుతూ, ఆ ప్రయుక్తి(ప్రాజెక్ట్)కి మరిన్ని నిధులు సమకూర్చటం జరుగుతుంది ఎందుకంటే వన్య ప్రాణుల పర్యటనకు నగదు చెల్లించి వస్తారు కాబట్టి.

అంతే కాకుండా, పరిరక్షణ ప్రయుక్తుల వలన ప్రపంచంలోని పలు జాతుల గురించి మనకు తెలుస్తుంది. ఎందుకంటే, మనం ఆ జాతుల గురించి కనుగొనకముందే అవి అంతరించిపోతే, వాటి ప్రాముఖ్యతను తెలుసుకునే మార్గం ఉండదు. పరిరక్షణ ప్రయుక్తులు ఔషధాలకి సంబంధించిన విజ్ఞానాన్ని పెంచుతాయి. ఎందుకంటే, పర్యావరణ వ్యవస్థలను పరిరక్షించటం ద్వారా కొత్త ఔషధాలను వెలికితీసే అవకాశం ఉంది, ఇవి ప్రస్తుతం నయం చేయలేని వ్యాధుల చికిత్సకు ఉపయోగపడవచ్చు. దీనివల్ల రోగులకు, ఔషధ వ్యవస్థలకు మేలు జరుగుతుంది.

పరిరక్షణ ప్రయుక్తులు ఎదుర్కొనే సవాళ్ళలో ఒకటి డబ్బు ఖర్చు. రక్షిత ఆవాసాలకు కంచె వేయటం మరియు వేటగాళ్లను నివారించడానికి కాపలాకు మనుషులను (రేంజర్‌లను) నియమించటం వంటి ముఖ్యమైన పనులకు స్వచ్ఛంద సంస్థలు తగినంత డబ్బును సేకరించగలగాలి. మనం జీవిస్తున్న ప్రపంచాన్ని పరిరక్షించటం యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన లేకపోవటం ఇంకొక సవాలు. ప్రజలు పరిరక్షణ గురించి అర్థం చేసుకోవడానికి దాని ప్రాముఖ్యతను తెలిపే కార్యక్రమాలు మరియు విద్య అవసరం.

ప్రస్తుత పరిస్థితుల వలన, ఎన్ని సవాళ్ళు ఉన్నా, మనకు ఉన్న అన్ని రకాల సహజ వనరులని మరియు ప్రాణులని రక్షించుకోవటం ఎంతైనా అవసరం.

## విభాగం 2

ఇప్పుడు **పాఠ్యం 2 వాతావరణ మార్పు**ని చదివి, ప్రశ్నపత్రంలోని **4, 5 ప్రశ్నలకు** సమాధానాలు వ్రాయండి.

**పాఠ్యం 2**

### వాతావరణ మార్పు

వాతావరణ మార్పు అనేది ఉష్ణోగ్రతలు మరియు వాతావరణ నమూనాలలో దీర్ఘకాలిక మార్పులను సూచిస్తుంది. ఈ మార్పులు సహజమే కానీ కొన్ని వందల సంవత్సరాల నుండి మానవ కార్యకలాపాలు వాతావరణ మార్పులకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. పారిశ్రామిక విప్లవం ప్రారంభం నుండి ప్రజలు మరింత ఎక్కువగా శిలాజ ఇంధనాలను కాల్చారు మరియు విస్తారమైన భూభాగాలను అడవుల నుండి వ్యవసాయ భూములుగా మార్చారు. ఇలా చేయటం వల్ల గాలి మరియు నీటి నాణ్యత మరింత దిగజారటం, కొన్ని వ్యాధులు వ్యాప్తి చెందటం, మరియు వాతావరణ తీవ్రత పెరగటం జరుగుతున్నాయి. తీవ్రమైన కరువు, తుఫానులు, వడగాల్పులు, పెరుగుతున్న సముద్ర మట్టాలు, కరుగుతున్న హిమానీనదాలు (గ్లేసియర్) మరియు వేడెక్కుతున్న మహాసముద్రాలు నేరుగా జంతువులకు హాని కలిగిస్తున్నాయి, అవి నివసించే ప్రదేశాలను నాశనం చేస్తున్నాయి. ఈ వాతావరణ మార్పులు మానవ ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతున్నాయి.

వాతావరణ మార్పుల యొక్క దీర్ఘకాలిక ప్రభావాలలో సముద్రపు మంచు కొండలు తగ్గటం మరియు శాశ్వత మంచు కరిగిపోవటం, వడగాల్పులు మరియు భారీ అవపాతం పెరగటం మరియు పలు ప్రాంతాలలో నీటి వనరులు తగ్గుతాయని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. 2050 నాటికి మధ్య, దక్షిణ, తూర్పు మరియు ఆగ్నేయాసియా ప్రాంతాల్లో మంచినీటి లభ్యత తగ్గుతుందని అంచనా; పెరిగిన వరదల కారణంగా తీర ప్రాంతాలు ప్రమాదంలో ఉంటాయి; వరదలు మరియు కరువులతో సంబంధం ఉన్న వ్యాధుల సంఖ్య కొన్ని ప్రాంతాలలో పెరుగుతుందని అంచనా. ఇంతటి హాని కలిగించే వాతావరణ మార్పులను అరికట్టడానికి, లేదా వాటి ప్రభావాన్ని పరిమితం చేయడానికి వ్యక్తులు, సంస్థలు మరియు ప్రభుత్వాలు పూనుకోవాలి. అందరూ దీనిని తమ వ్యక్తిగత బాధ్యత అనుకుని తగిన చర్యలు తీసుకోవాలి.

ఫలోత్పాదకశక్తి ఎక్కువగా ఉన్న విద్యుత్ ఉపకరణాలు, తక్కువ విద్యుత్ తో వెలిగే దీపాలను వాడటం ద్వారా విద్యుత్ ని ఆదా చెయ్యచ్చు. ఇంధనంతో నడిచే వాహనాలకు బదులు తక్కువ దూరాలు వెళ్ళేటప్పుడు నడవటం లేదా సైకిలు తొక్కడం వల్ల వాయు ఉద్గారాలు తగ్గుతాయి, ఆరోగ్యం మరియు దృఢత్వం కూడా పెరుగుతుంది. దూర ప్రయాణాలకు రైలు లేదా బస్సులో వెళ్లడాన్ని పరిగణించండి. విమానాలు పెద్ద మొత్తంలో శిలాజ ఇంధనాలను వాడి, గణనీయమైన వాయు ఉద్గారాలను ఉత్పత్తి చేస్తాయి. కాబట్టి విమాన ప్రయాణాలు మరీ తప్పనిసరి అయితేనే చేయాలి.

ఎక్కువ కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు తింటూ, మాంసం మరియు పాల ఉత్పత్తులు తగ్గించటం వలన, పర్యావరణం మీద ప్రభావం గణనీయంగా తగ్గుతుంది. మొక్కల ఆధారిత ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయటం వలన వాయు ఉద్గారాలు తక్కువ వెలువడతాయి మరియు వీటికి తక్కువ శక్తి, భూమి మరియు నీరు అవసరమవుతాయి.

మనం కొనుగోలు చేసే వస్తువులు, బట్టలు మరియు ఇతర వస్తువుల కోసం ముడి పదార్థాల వెలికితీత నుండి వాటిని అమ్మకానికి, మనం వాతావరణాన్ని రక్షించటానికి, వీలైనంతవరకూ కొత్త వస్తువులను కొనకూడదు, తప్పక కొనాల్సి వస్తే పాత వస్తువులను కొనటానికి ప్రయత్నించాలి, మరియు కుదిరినంతవరకూ ఉన్న వాటిని మరమ్మత్తు చేయించి వాడుకోవాలి. అలాగే వస్తు భాగాలను కుదిరినంత వరకూ పునరుపయోగించాలి. స్థానిక మరియు కాలానుగుణ ఆహారాలను కొనుగోలు చేయటంతో పాటు, వనరులను బాధ్యతాయుతంగా ఉపయోగిస్తూ, వాయు ఉద్గారాలు మరియు వ్యర్థాలను తగ్గించడానికి కట్టుబడి ఉన్న సంస్థల ఉత్పత్తులను ఎంచుకోవాలి.

ప్రగతి సాధించడానికి వేగవంతమైన మరియు అత్యంత ప్రభావవంతమైన మార్గాలు - వాతావరణ మార్పు గురించి తరచుగా మాట్లాడటం మరియు చర్య తీసుకోవడంలో ఇతరులు కూడా కలిసేలా చేయటం. అంతేకాకుండా మీ పొరుగువారు, సహోద్యోగులు, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో మాట్లాడండి. మీరు మార్పులకు మద్దతు ఇస్తున్నారని వ్యాపార యజమానులకు తెలియజేయండి, వారు తలపెట్టే కార్యక్రమాలకు చేయూత ఇవ్వండి. అందరూ కలిసికట్టుగా చర్య తీసుకోవాలని స్థానిక మరియు ప్రపంచ నాయకులకు విజ్ఞప్తి చేయండి.

**BLANK PAGE**

© UCLES 2024 

**BLANK PAGE**

© UCLES 2024

**BLANK PAGE**

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

To avoid the issue of disclosure of answer-related information to candidates, all copyright acknowledgements are reproduced online in the Cambridge Assessment International Education Copyright Acknowledgements Booklet. This is produced for each series of examinations and is freely available to download at www.cambridgeinternational.org after the live examination series.

Cambridge Assessment International Education is part of Cambridge Assessment. Cambridge Assessment is the brand name of the University of Cambridge Local Examinations Syndicate (UCLES), which is a department of the University of Cambridge.